క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే రాక

గోపవరం : మండలంలోని బ్రాహ్మణపల్లెలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సుధ హాజరు కానున్నట్లు సర్పంచ్ లక్ష్మిదేవి తెలిపారు. జనవరి నుండి రూ.3 వేలు వైఎస్సార్ పెన్షన్ కానుకను ఎమ్మెల్యే చేతులమీదుగా వృద్ధులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

అక్షింతలు పంపిణీ

ప్రొద్దుటూరు : స్థానిక 33వ వార్డు ఆర్ట్స్ కాలేజి రోడ్డులోని శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో అయోధ్య రామమందిర తీర్థ క్షేత్ర ట్రస్టు అందించిన శ్రీరాముని అక్షింతలకు పూజలు చేసి పంపిణీ కార్యక్రమాన్ని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, వినాయకనగర్ రామసేవకులు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి, బీజేపీ నాయకులు కర్నాటి యల్లారెడ్డి, భూమిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వినయ్ కుమార్ రాజు, కొంపల హరి, విద్యామందిర్ రామచంద్రయ్య పాల్గొన్నారు.

నూతన నియామకం

మైదుకూరు : రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా ఆర్థిక కార్యదర్శిగా మైదుకూరుకు చెందిన ఉపాధ్యాయుడు గోశెట్టి రామమోహన్ ఎన్నికయ్యారు. సోమవారం కడపలో ఎస్టీయూ 77వ కౌన్సిల్ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మైదుకూరు జెడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో సైన్స్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న రామమోహన్‌ను ఆర్థిక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన ఎన్నికపై ఎస్టీయూ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ప్లేట్లు పంపిణీ

ప్రొద్దుటూరు : స్థానిక కూరగాయల మార్కెట్‌లో సోమవారం దస్తుమియా అండ్ సన్స్ షేక్ ఖాదర్‌వలి, ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సేవా సొసైటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దస్తుమియా అండ్ సన్స్ సభ్యులైన షఫీవుల్లా, రబ్బాని, మౌలాని, అంజుమన్, ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సేవా సొసైటీ కన్వీనర్ అఫ్జల్, గౌరవాధ్యక్షుడు చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి పింఛన్ల పంపిణీ

ప్రొద్దుటూరు : వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా పెంచిన రూ.3 వేలు సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఈనెల 3వ తేదీన ప్రారంభం కానున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి తెలిపారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. 3వ తేదీన 22, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34 వార్డులకు సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు, 4వ తేదీ ఉదయం 9 గంటలకు గంగమ్మ ఆలయం వద్ద 11, 12, 13, 20, 23 వార్డులకు సంబంధించి, మధ్యాహ్నం 3 గంటలకు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో 3, 4, 5, 6, 7, 8, 9, 10 వార్డులకు సంబంధించి, 5వ తేదీ ఉదయం 9 గంటలకు జిన్నా రోడ్డులో 14, 15, 16, 17, 18, 19, 21 వార్డులకు సంబంధించి, మధ్యాహ్నం 3 గంటలకు రిషి అపార్ట్‌మెంట్ వద్ద 1, 2, 35, 36, 37, 38, 39, 40, 41 వార్డులకు సంబంధించి పింఛన్ల పంపిణీ చేస్తామని వివరించారు. మొత్తం 15,365 పింఛన్లను పంపిణీ చేయనున్నామని తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


చాపాడు: ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ప్రొద్దుటూరు : ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, రాచమల్లు రాఘవేంద్రారెడ్డిని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


బి.కోడూరు : ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలను గజమాలతో సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బద్వేలు అర్బన్ : బద్వేలులో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచే పట్టణంలో న్యూ ఇయర్ సందడి నెలకొంది. చర్చిలను, ఆలయాలను విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు. చర్చిలలో అర్ధరాత్రి సామూహిక ప్రార్థనలు జరుపగా దేవాలయాలలో సోమవారం తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీపాలెం సమీపంలోని పురాతన వెంకటేశ్వరస్వామి ఆలయం, నెల్లూరు రోడ్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయం, తెలుగుగంగ కాలనీ రోడ్డులోని దత్తసాయిబాబా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పలువురు అధికారులు తమ ఉన్నతాధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ సుధను మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, కౌన్సిలర్లు, ఆయా మండలాల నాయకులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. అలాగే మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డిని ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు, వివిధ శాఖల అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాలక్ష్మీదేవి శ్రీరాములు, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి, మున్సిపాలిటీ, ఆయా మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట తప్పని నేత జగనన్న..

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ పెన్షన్ కానుక మొత్తాన్ని రూ.3 వేలకు పెంచి మాటతప్పని నేతగా జగనన్న నిలిచారని నగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ గానుగపెంట రమణమ్మ, వైఎస్సార్‌సీపీ గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలు, వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు సందర్భంగా స్థానిక 6వ వార్డులో సోమవారం వృద్ధులు, ప్రజల నడుమ భారీ కేక్ కట్ చేశారు. అనంతరం ఇరువురిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైబీయూ పాలక మండలి సభ్యులు కొండపల్లి సుబ్బారావు, బీసీ సంఘం నాయకులు గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : మండలంలో ప్రజలు న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నేలటూరు సుబ్బారెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మేకల రత్నకుమార్ యాదవ్‌లతో పాటు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ అనుబంధ సభ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి, సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డిలను వారి నివాసంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

చాపాడు : చాపాడులోఎంపీపీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు ఎంపీపీ లక్షుమయ్యను కలసి నూతన సంత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప మండలాధ్యక్షులు పల్లవోలు ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీపీ లక్షుమయ్యను సన్మానించారు. మండల అభివృద్ధి అధికారి శ్రీధర్‌నాయుడును సచివాలయ సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు.

మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదే విజయం

ప్రొద్దుటూరు : బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో జరిగే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడం తథ్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం దొరసానిపల్లెలోని ఎమ్మెల్యే రాచమల్లు ఇంటి వద్ద భారీ ఎత్తున వేడుకలను నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులతోపాటు అధికారులు హాజరయ్యారు. కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. వచ్చిన వారందరికి ఇంటి వద్ద ఎమ్మెల్యే అల్పాహారం ఏర్పాటు చేశారు.

బెంగళూరు నుంచి గజమాల

నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు కోసం ప్రత్యేకంగా బెంగళూరు నుంచి వైఎస్సార్‌సీపీ రంగులతో తయారు చేసిన గజమాలను కౌన్సిలర్లు పిట్టా బాలాజీ, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, తొగటవీరక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చౌడం రవిచంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకుడు అక్రమ్ తెప్పించారు. ఎమ్మెల్యే రాచమల్లును, యువ నాయకుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డిని గజమాలతో సన్మానించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్లు పాతకోట బంగారు మునిరెడ్డి, ఆయిల్ మిల్లు ఖాజా, కౌన్సిలర్లు, ఎంపీపీ శేఖర్ యాదవ్, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి రాజారాం రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టిబాబు, కోనేటి సునంద, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు తదితరులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సరం శుభాలు తేవాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీరాములపేటలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్సీ ఆర్.రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. 2024 అందరికి శుభాలు తేవాలని ఎమ్మెల్సీ ఆకాంక్షించారు. బ్రహ్మంగారి మఠం యాదవ సమాజ అన్నసత్రంకు సంబంధించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. శ్రీకృష్ణాలయ యాదవ సేవా సంఘం నాయకులు వెంకటరమణ, వెంకటయ్య, బీసీ సంఘాల నాయకులు రాజు, చంద్రబాబు, ఉద్యోగ సంఘాల నాయకులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి, చిలకల కృష్ణారెడ్డి, పొట్టు లక్ష్మిరెడ్డి, బద్వేలు వాసు, కల్లూరు ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు సన్మానం

బి.కోడూరు : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎస్.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వంద మందికి పైగా కార్యకర్తలు పోరుమామిళ్లలోని ఎమ్మెల్సీ స్వగృహానికి ర్యాలీగా వెళ్ళి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ఆదిత్యరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ రమణారెడ్డిలను గజమాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ దావీదు, పిచ్చిరెడ్డి, రామలక్ష్మిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, చలపతిరెడ్డి, వెంకటసుబ్బయ్య, నరసింహులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మెన్ పులి సునీల్‌కుమార్ పోరుమామిళ్లలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డికి, యువ నేత ఆదిత్యారెడ్డికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

చాపాడు : నూతన సంవత్సరం పురస్కరించుకుని సోమవారం మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డిని చాపాడు మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్ద ఎత్తున కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షులు తెలిదేల లక్షుమయ్యతో పాటు లక్ష్మీపేట మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, చియ్యపాడుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు రమణారెడ్డి, జయరామిరెడ్డి, సీపీ సుబ్బారెడ్డిలతో పాటు అధికారులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.


ప్రొద్దుటూరు కల్చరల్ : యాదవ సమాజం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ తదితరులు


బద్వేలు అర్బన్ : కేక్ కట్ చేస్తున్న బంగారు శీనయ్య దంపతులు

న్యాయవాదుల ఆధ్వర్యంలో ...

ప్రొద్దుటూరు క్రైం : ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో ముస్లిం న్యాయవాదుల ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. కోర్టులో సూపరింటెండెంట్‌గా, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా పని చేసి పదవీ విరమణ పొంది ప్రస్తుతం న్యాయవాదిగా కొనసాగుతున్న షేక్ జిలానిబాషాను న్యాయవాదులు సన్మానించారు. అలాగే సుదీర్ఘ కాలం న్యాయవాదిగా కొనసాగుతున్న దాదాపీర్‌ను కూడా సన్మానం చేశారు. న్యాయవాదులు జిలాని, నూరుల్లా, దాదాహయ్యత్, జాకీర్, ఏఎస్ మహబూబ్‌పీర్ పాల్గొన్నారు.

ఆలయాలలో ప్రత్యేక పూజలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక బొల్లవరంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున శ్రీదేవిభూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామికి విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా గజమాలలతో, స్వామివారి మూలవిరాట్‌ను తలపాగా, ఆదిశేషుని పడగలతో అలంకరించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను గరుడ వాహనంపై కొలువుదీర్చి ప్రాకారోత్సవాన్ని గోవింద నామస్మరణల మధ్య జరిపారు. నూత న సంవత్సరం సందర్భంగా ఉదయం, సాయంత్రం వేళల్లో భక్తుల సందడి నెలకొంది. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోనా ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మంగారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

బ్రహ్మంగారిమఠం : నూతన సంవత్సరం సందర్భంగా కాలజ్ఞాని ప్రబోధకర్త పోతులూరు వీర బ్రహ్మంగారిని సోమవారం ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, సతీమణి ప్రభావతమ్మలు దర్శించుకున్నారు. ఆలయ మేనేజర్ ఈశ్వరాచారి, పూర్వపు మఠాధిపతి కుమారులు వెంకటాద్రిశర్మ, వీరభద్రలు ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు పూజలు చేసి స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరనారాయణరెడ్డి పాల్గొన్నారు.

రాజుపాళెం : వెల్లాల పుణ్యక్షేత్రమైన శ్రీచెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వర స్వాముల ఆలయాలు, అలాగే ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్‌పర్సన్ కానాల విజయలక్ష్మి, ఈఓ నరసయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు కానాల బలరామిరెడ్డి తదితరులు పూజలు చేశారు.

బి.మఠంలో భక్తుల సందడి

బ్రహ్మంగారి మఠం : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం జిల్లా నలుమూలలనుంచి స్వామివారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులను దృష్టిలో ఉంచుకొని దేవస్థానం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈశ్వరీదేవి మఠం, పోలేరమ్మ, బ్రహ్మంసాగర్‌ను భక్తులు తిలకించారు.

చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

చాపాడు : మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని చాపాడు, పల్లవోలు రాజుపాళెం, అనంతపురం, చిన్నగురువళూరు, మొర్రాయిపల్లె, చియ్యపాడు, మడూరు, అన్నవరం, అల్లాడుపల్లె, కేతవరం తదితర గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి 10 గంటల నుంచి 12 గంటల వరకూ నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అన్ని చర్చిలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి క్రైస్తవులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రతి ఒక్కరికీ వాగ్దానాలు అందించారు. ఈ సందర్భంగా చాపాడులో స్త్రీ, పురుషులకు వివిధ రకాలైన క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, కుర్చీలాట, టగ్ ఆఫ్ రోప్ పోటీలను నిర్వహించారు.

మైదుకూరు : మైదుకూరు పట్టణంలోని శాంతినగర్ సీఎస్ఐ చర్చిలో పాస్టర్ వినయ్ కుమార్ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మున్సిపాలిటీలోని కృష్ణాపురం సీఎస్ఐ చర్చిలో పాస్టర్ అర్నిష్ రాజ్ నూతన సంవత్సర సందేశాన్ని వినిపించారు. చర్చి ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సీఎస్ఐ షాలోమ్ టౌన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.


ప్రొద్దుటూరు కల్చరల్ : గరుడ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరుడు


రాజుపాళెం : ప్రత్యేక అలంకరణలో సంజీవరాయ స్వామి


చాపాడు సీఎస్ఐ చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్

నేడు వైద్య శిబిరం

చాపాడు : మండలంలోని అల్లాడుపల్లె గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీధర్‌నాయుడు తెలిపారు. గ్రామంలోని హెల్త్ క్లినిక్ వద్ద ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ నిర్వహించే వైద్య శిబిరంలో స్పెషలిస్టు వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

నేడు బేతాయపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష

గోపవరం : మండలంలోని బేతాయపల్లె సచివాలయం వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ తెలిపారు. ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక వైద్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వైద్యపరీక్షల అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.


ఆశ్రమానికి రూ.50 వేలు వితరణ



బాలుడు దంపతులను సన్మానిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు రామకృష్ణారెడ్డి, రామతులసి

కాశినాయన : మండలంలోని గొంటువారిపల్లెకు చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి వేముల కోట బాలుడు ఓబుళాపురం సగిలేరు ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమానికి సోమవారం రూ.50 వేలు విరాళంగా అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బాలుడు మాట్లాడుతూ తాను ఆర్మీలో పనిచేసి రిటైర్డ్ అయ్యానని, రిటైర్మెంట్ ఫంక్షన్ చేసుకోకుండా ఆ ఫంక్షన్‌కు అయ్యే ఖర్చును సేవాశ్రమానికి విరాళంగా ఇచ్చానన్నారు. వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి, రామతులసిలు బాలుడు దంపతులను ఘనంగా సత్కరించారు.

యాదవ సంఘ అభివృద్ధికి కృషి


మాట్లాడుతున్న ఈశ్వరమ్మ

పోరుమామిళ్ల : యాదవ సంఘం అభివృద్ధికి అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర నాట్యకళల డైరెక్టర్, మాజీ ఎంపీపీ ఈశ్వరమ్మ పేర్కొన్నారు. సోమవారం స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో జరిగిన పోరుమామిళ్ల ప్రాంతీయ యాదవసంఘ సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో సంఘ నాయకులు మాట్లాడారు. అనంతరం నూతన కమిటీలను ఎన్నుకున్నారు. పోరుమామిళ్ల మండల యాదవ సంఘ గౌరవ అధ్యక్షులుగా క్రిష్ణమోహన్, వీరయ్య, అధ్యక్షులుగా మురళి, ప్రధాన కార్యదర్శిగా కిషోర్‌యాదవ్, కాశినాయన మండల అధ్యక్ష, కార్యదర్శులుగా నరసింహులు, తిరుపతి, కలసపాడు మండల అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీనివాసులు, బాలుడును ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు రమణయ్య, రామసుబ్బయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ విడుదల


క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న నాగార్జునరెడ్డి

బి.కోడూరు : ఎస్ఆర్‌హెచ్‌ఆర్‌సి ట్రస్టు 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి సోమవారం పోరుమామిళ్లలోని తన స్వగృహంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రామ్మోహన్‌రెడ్డి, సాంబశివారెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.